www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 11 డిసెంబర్ 2022
5
కాకినాడ

పెద్దాపురంలో అత్యధిక వర్షపాతం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షానికి అత్యధికంగా పెద్దాపురం మండలంలో 19.4మి.మీ నమోదు కాగా, కిర్లంపూడి మండలంలో 3.8 మి.మీ వర్షపాతం అత్యల్పంగా నమోదయింది. జిల్లా మొత్తం 216.6 మి.మీ వర్షపాత నమోదు కాగా 10.1 మి.మీ వర్షపాతం సరాసరిగా నమోదైనట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. కరప19.4, తొండంగి16.6, సామర్ల కోట 15.4, తాళ్లరేవు 15.2, గండేపల్లి 13.2, కాకినాడ రూరల్ 12.2, కాజులూరు 12, కాకినాడ 11.8 , శంఖవరం 9.8, పెదపూడి 8.4, తుని 8.4, ప్రత్తిపాడు 8.2, రౌతులపూడి 7.4, యు కొత్తపల్లి 7.2, ఏలేశ్వరం 7.0, జగ్గంపేట 5.4, పిఠాపురం 5.4, కోటనందూరు 4.8, గొల్లప్రోలు 4.2, కిర్లంపూడి 3.8 మి.మీ వర్షపాతం నమోదయింది.

తుపాను ఇక్కట్లు

రాళ్లు పైకి లేచి ధ్వంసమైన ఉప్పాడ కొత్తపల్లి బీచ్ రోడ్డు

అలలకు బీచ్ రోడ్డు ధ్వంసం

- భయం గుప్పెట్లో ప్రయాణాలు - పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

బంగాళాఖాతంలో ఏర్పడిన మాండస్ తుఫాన్ వల్ల ఉప్పాడ కాకినాడ సముద్రతీరం అల్లా కల్లోలంగా మారడంతో అలల తాకిడికి ఉప్పాడ బీచ్ రోడ్డు కోతకు గురైంది ఇటీవల కోత నివారణకు రాళ్లను వేసిన కోతను నివారించలేక పోయాయి. శనివారం తీరంలో రాకాసి అలల తాకిడికి బీచ్ రోడ్డు ధ్వంసమై రక్షణగా వేసిన రాళ్లు రోడ్డుపైకి చేరాయి. కనీసం అధికారులు అక్కడ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు పొంచి ఉంటాయని అక్కడి మత్స్యకారులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బీచ్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

తుపానులో బంగారం కోసం తీరంలో వెతుకులాట

జోరు వాన.. పెనుగాలి.. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా ఉప్పాడ తీరం వెంబడి ఇసుకలో చిన్న చిన్న బంగారం రజను దొరకడంతో శనివారం వేకువ జాము నుంచి బంగారం కోసం దువ్వేస్తూ, జల్లెడలతో వెదుకులాడుతున్నారు. జగ్గరాజుపేట, ఉప్పాడ పాత మార్కెట్ సమీప సముద్ర తీరంలో బంగారు ముక్కలు, బంగారం రజను కొట్టుకు వస్తున్నాయని ప్రచారంతోచిన్నా పెద్దా, ఆడా మగా అంతా ఇప్పుడు సముద్ర తీరంలోనే ఇసుకను జల్లెడ పడుతున్నారు. దొరికిన బంగారం రజను రూ.1000 నుంచి2,000 వేలు వరకు వస్తుందని కొందరు మత్స్యకార మహిళలు తెలుపుతున్నారు. ఉప్పాడకు చెందిన మత్స్యకార మహిళలకి బంగారం చెవిదిద్దులు, ముక్కుపుడక లభ్యమైనట్లు చెప్పారు.

బంగారం కోసం వెతుకుతున్న మత్స్యకారులు

(ఇన్‌సెటలో)దొరుకుతున్న చిన్న చిన్న బంగారు వస్తువులు

మాండస్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా జోరుగా వీస్తున్న చల్ల గాలులతో కురుస్తున్న వర్షంతో ధాన్యం రాశులుపోసుకున్న రైతులు వాటిని సంరక్షించుకోవడంలో కంటి మీద కునుకు లేకుండా శ్రమిస్తున్నారు. ఓ వైపు అలల తాకిడికి ఉప్పాడ తీరంలో రోడ్డు ధ్వంసం అయింది. వ్యవసాయాధికారులు రైతులు ఆందోళన చెందకుండా పంటను రక్షించుకునేలా సూచనలు చేస్తున్నారు. మరో వైపు వర్షాల వల్ల తేమ శాతం పెరిగిన ధాన్యాన్ని ప్రభుత్వమే బేషరతుగా కొనుగోలు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పంటను కాపాడుకోవడంలో కునుకు లేని రైతులు

నవరలో పట్టుబడి చేసిన బస్తాలను వర్షం తెరపి ఇచ్చినపుడు ఆరబెట్టుకొంటున్న రైతు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకూ వర్షం కురుస్తునే ఉంది. శనివారం 15.4 ఎంఎం వర్షపాతం నమోదు అయింది. మధ్యలో ఆకాశం తెరపి ఇచ్చి ఎండ కాసింది. వెంట వెంటనే వర్షం, వెంటనే ఎండ, చల్లబడిన వాతావరణంతో ధాన్యం రాశులు ఎక్కడ పాడవుతాయోనని రైతులు శ్రమిస్తూ పొలాల్లో రోడ్డు పక్కన కాపలా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ధాన్యం ఆరబెట్టుకోవడం సాధ్యం కావడం లేదని, దానికి తోడు కూలీ ఖర్చులు భారం పెరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తేమ శాతం 17 నుండి 20కి పెంచి ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

చొల్లంగిలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుకు సూచనలు ఇస్తున్న ఎఒ వెంకటరమణ

వరి పంట వర్షాలకు తడిస్తే... జాగ్రత్తలు..

ప్రజాశక్తి - తాళ్లరేవు

వర్షాలు, తుఫానులకు వరి పంట తడిస్తే కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే వరి మొలకెత్త కుండా కాపాడుకోవచ్చని చొల్లంగి వ్యవసాయ సహాయ అధికారి వెంకటరమణ రైతులకు తెలిపారు. ధాన్యం నూర్పేటప్పుడు వర్షాలు పడి ధాన్యం తడిసిన తర్వాత రెండు మూడు రోజులపాటు ఎండబెట్టడానికి వీలు కానప్పుడు ఉప్పు, ఊక కలిపి ధాన్యాన్ని పోగు పెట్టినట్లు యితే ధాన్యం పాడవకుండా నిల్వ చేసుకోవచ్చన్నారు. వరి గింజలు మొలకెత్తకుండా రంగు మారకుండా, బూజు పట్టకుండా నివారించు కోవచ్చన్నారు. కంకుల మీద 5 కిలోల ఉప్పును 100 లీటర్ల నీటిలో ఆ ద్రావ కాన్ని పనల మీద, కంకుల మీద జల్లాలి. దీనివలన గింజ మొలకెత్తకుండా ఉంటాయి. ఎకరం వరి పనలకు సుమారు 40 నుంచి 50 కిలోల ఉప్పు సరిపో తాంది. పనలు ఆరకుండా కుప్ప వేసిన ఎడల ఆ ఒక ఎయితే కుప్పలు వేసే సమయంలో 5 శాతం ఉప్పు నీటిని పిచికారి చేసి సమానంగా పడేటట్లు ఉప్పును జల్లి ఆరనిస్తే 10, 15 రోజుల వరకు గింజ మొలకెత్తదు. ప్రతి 100 కిలోల పైరు భాగాన 2 కిలోల ఉప్పు వరుసగా చల్లుతూ కుప్ప వేసినట్లయితే తేమ త్వరగా పీల్చుకుని ధాన్యం చెడిపోకుండా ఉంటాయి. ఈ జాగ్రత్తలు రైతులు పాటించాలని ఆయన కోరారు.

వర్షాల వల్ల తేమ శాతం పెరిగిన ధాన్యాన్ని
ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

వర్షాలు వల్ల తేమ శాతం పెరిగిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు లక్ష్యం 2.40 లక్షల మెట్రిక్ టన్నులు అయితే ఇప్పటివరకు లక్ష మెట్రిక్ టన్నులు కొనుగోలు జరగడం చూస్తుంటే రైతాంగాన్ని బయట మార్కెట్ దయా దాక్షిణ్యాలకు వదిలివేయడమేనని రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ధాన్యం అరబెట్టుకున్న రైతాంగం వర్షాల వల్ల ఇబ్బందులు గురవుతున్నారని, తుపాను రైతాంగాన్ని ఊపిరి పీల్చుకొనివ్వడం లేదన్నారు. తేమ శాతం పెరిగితే ధాన్యం రేటు తగ్గుతుంది కాబట్టి వ్యాపారులు తేమ శాతం పెరగడాన్ని అవకాశం తీసుకుంటున్నారన్నారు. ఆర్.బి.కె అధికారులు ధర తగ్గకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే బయట వ్యాపారులకు రూ.200 తక్కువకు కౌలు రైతులు ధాన్యం అమ్ముకున్నారని రాజశేఖర్ తెలిపారు. కుప్పలపై ఉన్న ధాన్యం మసూలుకు, గోనె సంచులు సరఫరాకు చర్యలు తీసుకోవాలని, సంచులు, పట్టుబడికి, ధాన్యం షావుకారులపై ఆధార పడవలసి వస్తోందని రైతాంగం తెలిపారని రాజశేఖర్ తెలియచేశారు.

మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్నం ఎస్ఎఫ్ఐ నాయకులు

13 నుంచి ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభ

ప్రజాశక్తి - కాకినాడ

తెలంగాణ రాష్ట్రం ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 13 నుండి 16 వరకు జరుగుతున్న ఎస్.ఎఫ్.ఐ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక పి.ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిలభారత మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్య క్షులు టి. రాజా విద్యార్థులు, మేధావులు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న నూతన జాతీయ విద్యా విధానంపై, విద్యారంగ సమస్యలపై చర్చలు జరుగుతాయన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, ఉపాధి కోసం డిమాండ్ సాధనకు ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలో చర్చించి భవిష్యత్ ఉద్యమానికి ప్రణాళికలు వేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, నగర అధ్యక్షురాలు జి. సత్య కళాశాల అధ్యక్ష , కార్యదర్శులు హర్ష ప్రసాద్ కమిటీ సభ్యులు కృప, గోవిందు, రమేష్ పాల్గొన్నారు.

క్వారీ ప్రమాద మృతుల కుటుంబ వివరాల సేకరణ

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని ఎస్ పైడిపాల గ్రామ శివారు నా క్వారీ బ్లాస్టింగ్ ప్రమాదంలో మతి చెందిన ఎస్ పైడిపాలకు చెందిన పాలోజు వరహాలు. లక్ష్మీ దుర్గ భవాని దంపతుల ఆర్థిక స్థితిగతుల సేకరణకు కు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు రాము శనివారం పాలోజు వరహాలు. లక్ష్మీ దుర్గ భవాని నివాసానికి వెళ్లి వివరాలు సేకరించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివరాలు సేకరణకు వచ్చినట్లు అధికారులు తెలిపారు పిల్లల పోషణకు సంబంధించి ఎటువంటి ఆర్థిక వనరులు లేవని పిల్లలు నివసిం చడానికి గహం కూడా లేదని లక్ష్మీ దుర్గ భవాని తల్లి పాలోజు సత్యవతి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వరహాలు, లక్ష్మీదుర్గ భవాని దంపతులకు 5 సంవత్సరాల వయసు ఉన్న సౌజన్య శ్రీ, 7 ఏడు నెలల శ్రీలహరి అనే ఇద్దరు కుమార్తెలు. ప్రభుత్వ అధికారులు స్పందించి పిల్లలను ఆదుకోవాలని సత్యవతి కోరారు. సేకరించిన వివరాలను జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని అధికారులు తెలిపారు

కలెక్టరేట్‌లో రేపు స్పందన

ప్రజాశక్తి కాకినాడ

కాకినాడ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 12వతేదీ సోమవారం స్పందన ప్రజా విజ్ఞాపన స్వీకరణ కార్యక్రమం ఉదయం 9:30 నుంచి యధావిధిగా జరుగుతుంద కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు అంశాన్ని అర్జీదారులు, జిల్లా అధికారులు గమనించాలని కలెక్టర్ కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని చర్యలు తీసుకోవాలని ది ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు ఫణి పేర్రాజు కోరారు. కాకినాడ ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ది ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ 18వ రాష్ట్ర మహాజన సభ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు ఎన్‌విఎస్ కె.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర అధ్యక్షుడు ఫణి పేర్రాజు, జనరల్ సెక్రెటరీ కె.భావన ఋషి, ట్రెజరర్ వై.వి కోటేశ్వరరావు, ప్రతి జిల్లా నుంచి అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫణి పేర్రాజు మాట్లాడుతూ ఉద్యోగులకు ధాన్యం సేకరణ నుంచి డిపార్ట్మెంట్ రహిత బాధ్యతలు అప్పగించేలా, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమోషన్ విషయంలో జోన్ 4 ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఉద్యోగులకు రాని టి ఏ బిల్లులు ఇచ్చేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రతి జిల్లా అధ్యక్ష కార్యద ర్శులతో పాటుగా కాకినాడ జిల్లా ఉద్యోగ నాయకులు కె.ప్రతాప్‌కుమార్, కె.విజయ్‌కుమార్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

నడకుదురులో కరపత్రాలతో ప్రచారం చేస్తున్న మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి

రైతులను దగా చేసిన ప్రభుత్వం

- మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి

ప్రజాశక్తి-కరప

రైతులను మోసం చేసిన దగా వైసిపి ప్రభుత్వం అని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ అన్నారు. శనివారం నడకుదురు గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మాండస్ తుఫాన్ నేపథ్యంలో ఆరుగాలం కష్టించి పండించిన పంటను కాపాడుకునేందుకు రైతులు నానాతంటాలు పడుతున్నారన్నారు. మండలంలో ప్రధాన రోడ్లపై ధాన్యపురాశులు ఉన్నాయని, వర్షంకు ధాన్యం తడిస్తే రైతుల పరిస్థితి ఏంటని, తడిచిన ధాన్యాన్ని ఎవరు కొంటారని ఆయన ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలు సడలించాలని, తేమశాతాన్ని పరిగణ నలోకి తీసుకోకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుల్లిపల్లి శ్రీనివాసరావు, బుంగా సింహాద్రి కోటగిరి మహేంద్ర బాబు, కాకర్ల బుజ్జి చౌదరి, మద్దూరు స్వామి, చప్పిడి వెంకటేశ్వరరావు, పంపన కన్నారావు, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ సుకుమార్, పాల్గొన్నారు.

'అంబేద్కర్ విగ్రహం అధికారికంగానే తొలగించారు'

ప్రజాశక్తి - తాళ్ళరేవు

సుంకరపాలెం పంచాయతీ సాయిచంద్ర కాలనీ కమ్యూనిటీ స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులు ఎత్తుకెళ్లిపోయారనేది వాస్తవం కాదని, మా స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే ఫిర్యాదు మేరకు అధి కారులు ఆ విగ్రహాన్ని అధికారికంగా తొలగిం చారని మగాపు సుగుణవతి తెలియ జేశారు. 2016లో ప్రభుత్వం ద్వారా పట్టా పొందామని సుగుణవతి తెలిపారు. తమ స్థలంలో గ్రామపంచాయతీ పైపులైను అడ్డగా ఉందని జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు పైపులైను పంచాయతీ అధికారులు తొలగిం చారన్నారు. ఆ స్థలంలో ఇల్లు నిర్మించు కోవడానికి ప్రయత్నాలు చేస్తుండగా ఈనెల 7వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. దీనిపై తహశీల్దార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కోరంగి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆ విగ్రహాన్ని తొలగించి పంచాయతీ కార్యాల యంలో భద్రపరిచారని ఆమె తెలిపారు.

నేటి నుంచి ఫెన్సింగ్ పోటీలు

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

ఎపి క్రీడా ప్రాధికార సంస్థ, విజయ వాడ శాప్ లీగ్ టోర్నమెంట్ ఫేజ్-2లో భాగంగా రాష్ట్ర స్థాయిలో పాల్గొనే అభ్యర్థులు ఎన్నికకు ఆది వారం నుంచి రెండు రోజుల పాటు జిల్లా పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ కుమార్, క్రీడా శిక్షకులు డిఎస్ సునీత ఓ ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు తమ పేరును శాప్ లీగ్ అప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని 11,12 తేదీల్లోజిల్లా ప్రాధికారలో హాజరు కావాలన్నారు.

కార్టూ'నిజం'

ఏం లాభం.. విధుల్లేవ్.. నిధుల్లేవ్..!!

'ఆశా'ల ధర్నా

తాళ్లరేవులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) పిలుపులో భాగంగా శనివారం ఆశా వర్కర్లు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద డిమాండ్స్ డే నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరత్నం, లోవకుమారి, వరలక్ష్మి లు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆశా వర్కర్లు ప్రజల ఆరోగ్య పరిరక్షణ చూస్తూ ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు.కోవిడ్ సమయంలో ఆశా వర్కర్లు ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు.వీరి సేవలకు గుర్తింపుగా గ్లోబల్ హెల్త్ పురస్కారాన్ని అందుకున్నారన్నారు.వీరి సేవలను గుర్తించి వీరికి కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించా లని, రిటైర్మెంటు బెన్ఫిట్స్ ఇవ్వాలని, కోవిడ్ సమయంలో మరణించిన ఆశాలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, మరణించిన ఆశా వర్కర్ల స్థానంలో అర్హులైన వారి కుటుంబ సభ్యులను నియమించాలని,ఆశా వర్కర్ల ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,ఏఎన్ఎం శిక్షణ పొందిన ఆశా వర్కర్లకు వెయిటేజీ మార్కులు ఇచ్చి ఏఎన్ఎంలు గా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సీత,కుమారి, సలోమి, ఝాన్సీ, రామలక్ష్మి, చిన్నమ్మలు, చంద్రభారతి, సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఆశాల వినతి

తాళ్లరేవు అంబేద్కర్ భవనంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆశ వర్కర్లు కోరారు. తొలుత మండల ఆశా వర్కర్లు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా కొద్దిసేపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు పి.అనంతలక్ష్మి, ఆర్. నాగలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ నాయకులు జి. శ్రీదేవి, ఎల్. విమలాదేవి, జి .పుష్పావతి, ఎం. శారదా దేవి, ఎస్. కళావతి, బి. భవాని, వడ్డి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** మండల సిఐటియు కార్యదర్శి ఎస్‌కె. పద్మ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు నిరసన తెలియజేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కెవివి సత్యనారాయణకు అందజేశారు.

కోటనందూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

చైర్మన్ శ్రీనివాసరావును కలిసి మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రెస్ అకాడమీ చైర్మన్‌తో కలెక్టర్ కృతికా శుక్లా భేటీ

ప్రజాశక్తి -కాకినాడ

కాకినాడ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును శనివారం ఉదయం కాకినాడ రోడ్లు భవనాల శాఖ అతిథిగృహంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మర్యాద పూర్వకంగా కలిశారు ఆంగ్ల భాష నేర్చుకోవలసిన ఆవశ్యకత, జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న ఆంగ్ల భాష బోధనా కార్యక్రమాల గురించి కలెక్టర్‌తో చైర్మన్ శ్రీనివాసరావు చర్చించారు. కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ కార్యదర్శి యం.బాల గంగాధర్ తిలక్, డీపీఆర్ఓ పి.రవి, జేఆర్ఇ సి.బాబూరావు, ఏపీఆర్ఒలు కె.రవి, ఎస్.అజయ్, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వై. హెచ్.స్ సతీష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ముఖ్యఅతిథిగా సీనియర్ అడ్వకేట్ వై సత్యనారాయణ విద్యార్థులు ప్రతి అంశం పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంఘటనలు వివరించారు. అనంతరం ముఖ్య అతిధిని దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అతిగా సెట్రాజ్ మేనేజర్ కెఎస్‌వి కాశీవిశ్వేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

- పేదలకు వస్త్రాలు పంపిణీ

పెద్దాపురం దర్గా సెంటర్లోని మన ఇల్లు వద్దుల ఆశ్రమంలో జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ అధ్యక్షతన మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్ఐ రవికుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సభలో అప్పలకొండ మాట్లాడుతూ విదేశాలు వెళ్లినప్పుడు ఏజెంట్లు చేతిలో మోసపోయి విదేశాలలో ఇరుక్కుపోయిన 80 మందిని స్వదేశానికి తీసుకువచ్చా రన్నారు. తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న అంతర్జాతీయ అధికార ప్రతినిధి పిట్టా అప్పారావు, విజయ భాస్కరరావు, రాణి,కాశి చంద్రావతి, ధనలక్ష్మి, అరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వద్దులకు వస్త్రాలు, పండ్లు, బిస్కెట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కుంచే నాని బాబు, ఎస్ రెహమాన్, జుత్తుక అప్పారావు, ఎండి వల్లి భాషా, ఎండి మున్వర్, ద్వారంపూడి శ్రీను పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలం కోరంగి కైట్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వ ర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, విద్యార్థులకు మానవ హక్కుల పై అవగాహన కల్పించారు కార్యక్రమంలో. ఆర్. ఉమామహేశ్వరి, లెఫ్టినెంట్ అనిత, ఎన్ఎస్ ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు. బండి కుసువీర్,జాకీర్ హుస్సేన్ షేక్, రంగనాథం, సాయి మణికంఠ పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాలు పంపిణీచేస్తున్న ప్రతినిధులు, అధికారులు

సమావేశంలో మాట్లాడుతున్న సిఇఒ దినేష్‌కుమార్

లైసెన్స్ లేకుండా
విదేశాలకు ఉద్యోగులను పంపడం నేరం

- ఏజెంట్లకు ఎస్‌పి రవీంద్రబాబునాథ్ హెచ్చరిక

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇతర దేశాలకు ఉద్యోగాలపై వ్యక్తులను పంపించేటప్పుడు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ లేని ఏజెంట్లు ఉద్యోగాలపై వ్యక్తులను పంపించడం చట్టరీత్యా నేరమని ఎస్‌పి ఎం. రవీంద్రనాథ్ బాబు హెచ్చరించారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్‌పి పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాస్‌పోర్ట్, వీసాలు, విదేశాల్లో ఉద్యోగాలు, విదేశీ వర్తకులకు సదుపాయాలు కల్పిస్తున్న అధికారిక, అనధికారిక, ఏజెంట్లకు, మధ్యవర్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగాల కోసం, జీవనోపాధి కోసం, మన రాష్ట్రం నుంచి అనేక మంది నిరక్షరాస్యులు మహిళలు, కఠినమైన శారీరక శ్రమ ఉండే పనికి వెళుతున్నారన్నారు. వారికి విదేశాల్లో భాష రాక ఉపాధి కల్పించే వారి వలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇతర దేశాలకు కార్మికులను పంపేవారు లైసెన్స్ లేని వారందరూ తప్పనిసరిగా విదేశాంగ శాఖ- ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఏమిగ్రాండ్స్ నుంచి లైసెన్స్ పొందాలన్నారు. లైసెన్స్ లేకుండా వ్యక్తుల్ని రకరకాల పనులు ఇప్పిస్తామని విదేశాలకు పంపేవారు చట్ట ప్రకారం చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాడేపల్లి నుంచి వచ్చిన ఆంధ్ర రాష్ట్ర నాన్- తెలుగు సొసైటీ సీఈవో కే దినేష్ కుమార్ మాట్లాడుతూ వివిధ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రులకు సూచనలు ఇస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం ఏపి ఎన్ఆర్‌టిఎస్ హెల్ప్‌లైన్ నెంబర్ 918632340678, 918500027678 నంబర్లు 365 రోజులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నంబర్లను ప్రజా ప్రాచుర్యం పొందేలా ఏజెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవాస ఆంధ్రుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థను ప్రారంభించిందని, విదేశాల్లో ఉన్న ఆంధ్రాలోకి ఎలాంటి సమస్య వచ్చినా, తమ సంస్థను సంప్రదిస్తే వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి ఎం అంబికా ప్రసాద్, కాకినాడ డిఎస్‌పి పి.మురళీకృష్ణారెడ్డి, పెద్దాపురం ఇన్చార్జి డిఎస్‌పి ఎస్.మురళీమోహన్, ఇన్‌స్పెక్టర్లు ఈశ్వరుడు, నాగేశ్వర్ నాయక్, శ్రీరామ కోటేశ్వరరావు, కే శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక లిటరరీ అసోసియేషన్ గ్రౌండ్‌లో గిష్టా, లిటరరీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. టెన్నిస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజా సూరిబాబు రాజు, పసల పద్మ రాఘవరావు, లిటరరీ అసోసియేషన్ కార్యదర్శి జాస్తి రమేష్ లు మాట్లాడుతూ ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి 140 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శనివారం 35 ప్లస్, 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్,70 ప్లస్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు ఈ పోటీలు కొనసాగు తాయన్నారు.

క్లీన్ సిటీ ప్రోగ్రామ్‌కు సహకరించండి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఈనెల 12 నుండి 18వ తేదీ వరకు ఏలేశ్వరం నగర పంచాయతీలో చేపట్టనున్న క్లీన్ సిటీ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఇన్చార్జ్ కమిషనర్ కె.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో 12,13 తేదీలు క్లస్టర్ వారీగా, 14 వ తేదీ వార్డుల వారీగా 15వ తేదీ నగర పంచాయతీ వారీగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వార్డుల వారీగా వాలంటీర్లు మెప్మా ఎస్‌హెచ్‌జి సభ్యులు, ఆర్పీలు ఇంటింటికి వెళ్లి తడిచెత్త పొడి చెత్త విభజనపై అవగాహన డస్ట్ బిన్లు అందజేత కార్యక్రమం చేపడతారన్నారు. 16వ తేదీన సచివాలయాల వద్ద, 17వ తేదీన వార్డులలోను, 18వ తేదీన పట్నంలోనూ గ్రీన్ సిటీ గ్రీన్ సిటీ నినాదంతో ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

రాష్ట్రపతి నుండి మెడల్ స్వీకరిస్తున్న శ్రీనివాసరెడ్డి

(ఇన్‌సెట్‌లో) శ్రీనివాస్ రెడ్డి

ఐఎఎస్ టాపర్ శ్రీనివాస్ రెడ్డి

-రాష్ట్రపతి ముర్ము నుంచి మెడల్ స్వీకరణ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరానికి చెందిన ఐఎఎస్ టాపర్ సాడి శ్రీనివాసరెడ్డి అరుదైన ఘనత సాధించారు. 2021-22కి జరిగిన యూపీఎస్సీ పరీక్షల్లో టాప్ స్థానం దక్కించుకుని ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఐఎఎస్ శిక్షణ పొందుతున్న ముస్సోరిలోని లబసనలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ కోర్సులో టాపర్‌గా నిలవడంతో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి రాష్ట్రపతి మెడల్‌ను అందుకున్నారు. ఫౌండేషన్ కోర్సులో డైరెక్టర్ గోల్డ్ మెడల్‌ను కూడా అందుకున్నారు. శ్రీనివాస రెడ్డి కాకినాడ జెఎన్‌టియులో బీటెక్ పూర్తి చేశారు. ఆర్బిఐ, సెబి వంటి సంస్థల్లో ఉన్నత స్థాయి ఉద్యోగానికి అవకాశాలు వచ్చినా చేరకుండా పట్టుదలతో ఐఏఎస్‌కు ఎంపిక కావాలని పోటీ పరీక్షల్లో యుపిఎస్‌సిలో ఉత్తీర్ణులయ్యాడు. సుమారు పదహారేళ్ల తర్వాత తెలుగు వ్యక్తిగా ఐఏఎస్‌కు రాష్ట్రపతి మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని శ్రీనివాసరెడ్డి చెప్పారు.

గోదారి గలగలలు
కష్టాలు... కడగండ్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో రైతులను 'మాండూస్' తుపాను నష్టాలను తెచ్చిపెట్టింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ప్రారంభమైన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారి తుపాను రూపంలో కన్నెర్ర చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వారాంతంలో వివరి రెండ్రోజులు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. దీంతో పంటను రక్షించుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని వాపోతున్నారు. అత్యధిక మంది పంటను పొలాల్లోనే కుప్పలుగా వేసుకుని వాటిపై టార్పాలిన్లు వేయగా ఇంకొందరు కల్లాలకు తరలించి భద్రపరుచుకున్నారు. అయినప్పటికీ రైతులకు తేమ కష్టాలు తప్పేలా లేవని చెబుతున్నారు. మరోవైపు కాలువ, నదీ పరీవాహక ప్రాంతాల్లోని పొలాల్లో నీటి తడులు ఉన్నాయి. అటువంటి చోట ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. సంప్రదాయ పద్ధతిలో కోసిన వరిచేను ఎండిన తరువాత కుప్పలు పెట్టాల్సి ఉంటుంది. ధాన్యం కొనుగోలు ప్రక్రియ అస్తవ్యస్తంగా మారటే ఈ దుస్థితికి కారణమని తెలుస్తోంది. రైతు భరోసా కేంద్రాల్లోసాంకేతిక సమస్యలు వెంటాడుతుంటే కొనుగోలు నత్తనడకన సాగుతున్నాయి. మరో వైపు రైతులకు అవసరమైన గన్నీ సంచులు పూర్తి స్థాయిలో లేకపోవటంతో ధాన్యం కళ్లల్లోనే మిగిలిపోయిందని తెలుస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

ఆక్వా రైతు దిగాలు

గత నెల రోజులుగా రొయ్యల ధరలు నేలను తాకటంతో ఆక్వా రైతుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 100 కౌంట్ రూ.220 ఉండగా ప్రస్తుతం రూ.150 నుంచి రూ.160 మించడంలేదు. రొయ్యల సాగు చేసే రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తామని చెప్పటంతో రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీ వేసి ధర నిర్ణయించిన విషయం విదితమే. కనీసం రూ.230 చెల్లించాలని తెలిపింది. అయితే ఈ ధర ప్రకటనలకే పరిమితమైంది. మేత సరఫరా చేసే వ్యాపారులు డిసెంబరు ఒకటో తేదీ నుంచి అప్పు ఇవ్వటం లేదని తేల్చి చెప్పటంతో ఆందోళన నెలకొంది. రొయ్యల సాగుకు రూ. లక్షల్లో వెచ్చించాల్సి వస్తోంది. డీజిల్, విద్యుత్, రొయ్య పిల్లల కొనుగోలుకు తప్పని సరిగా పెట్టుబడి ఖర్చు చేయాలి. రొయ్యలకు వినియోగించే మేత, ప్రొ బయాటిక్స్, ఇతర మందులను వ్యాపారుల నుంచి అరువుగా తెచ్చుకోవటం పరిపాటి. అయితే ప్రస్తుతం వ్యాపారులు డిసెంబరు1 నుంచి అరువు ఇచ్చేది లేదని తేల్చి చెప్పేయటం,మరో వైపు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవటంతో రైతులు వచ్చిన ధరకు విక్రయించేస్తున్నామని చెబుతున్నారు. ఆ విధంగా గడిచిన నెల రోజుల్లో 10 వేల ఎకరాల్లో రొయ్యలను మధ్యలోనే పట్టినట్లు తెలుస్తోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యాపారులు ఏ రోజు కారోజు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు.

ప్రమాదాలకు కారణమైన అధికారుల నిర్లక్ష్యం

అధికారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు నెలవుగా మారింది. దువ్వాడ రైల్వే స్టేషన్‌లో బోగీ- ప్లాట్‌ఫామ్ మధ్య చిక్కుకుపోయి తీవ్ర గాయాలపాలైన అన్నవరం యువతి ఎం. శశికళ మృతి చెందిన విషయం విదితమే. మృత్యువుతో పోరాడి ఓడిపోయిన ఘటన జిల్లా ప్రజలను కలచి వేసింది. మరో వైపు అదే రోజు క్వారీలో జరిగిన అక్రమ పేలుళ్ల ఘటనలో గిరిజన దంపతులు మృత్యువాత పడ్డారు. ఈ రెండు ఘటనలకు అధికారుల పర్యవేక్షణ లేమే కారణమని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. రైల్వే స్టేషన్‌లలో ప్లాట్‌ఫాం ఎత్తు పెంచే పనులు కొన్ని చోట్ల అస్తవ్యస్తంగా జరిగింది. దీంతో ప్లాట్‌ఫాంకు రైలు బోగీకి పెరిగిన దూరం మృత్యువులా కాటేస్తోంది. దువ్వాడలో ఎంసిఎ చదువుతున్న శశికళ దువ్వాడ రైల్వే స్టేషన్‌లో దిగే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. రైల్వే రెస్క్యూ బృందం ప్లాట్ ఫామ్‌పై దిమ్మలు తొలగించి ఆమెను బయటకు తీసి ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. రౌతులపూడి మండలంలో గిరిజన దంపతులైన వరహాలు, లక్ష్మీ దుర్గాభవానీల మృతి వారి చిన్నారులను అనాధలుగా మిగిల్చింది. క్వారీ రాళ్ల కోసం వెళ్లిన సందర్భంలో ఆ ప్రాంతంలో ఊహించని రీతిలో భారీ పేలుళ్లతో చిక్కుకున్నారు. పెద్ద పెద్ద బండరాళ్లు పైన పడటంతో నుజ్జు నుజ్జయి మృతి చెందారు. అక్కడే గ్రామ స్థాయి నాయకుడు మరి కొందరితో కలసి దొడ్డిదారిన పేలుడు సామాగ్రి తెప్పించి ఈ క్వారీలో అక్రమ తవ్వకాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారుల వేధింపులకు నిరసనగా అంగన్‌వాడీల ఆందోళన

అధికారుల వేధింపులకు నిరసనగా అంగన్‌వాడీలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆందోళనలు మిన్నంటాయి. ఎపి ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ పర్యటన సమయంలో అధికారులు చేసిన హడావుడి కారణంగా కొండకోడ మండలానికి చెందిన సుబ్బలక్ష్మి అనే కార్యకర్త గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. మండల స్థాయి అధికారులతో మొదలైన రాష్ట్ర స్థాయి అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారంటూ అంగన్‌వాడీలు ఆందోళన బాట పట్టారు.

తెలుగుతో పాటు.. ఆంగ్లమూ ముఖ్యమే..

-రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాకినాడ

ఆధునిక పోటీ ప్రపంచంలో అత్యున్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే తెలుగుతో పాటు ఆంగ్లమూ ముఖ్యమేనని ఈ విషయాన్ని గుర్తించి, దార్శనికతతో ముఖ్యమంత్రి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా కొమ్మినేని శ్రీనివాసరావు ప్రెస్ అకాడమీ కార్యదర్శి ఎం.బాల గంగాధర్ తిలక్‌తో కలిసి తొండంగి మండలం, బెండపూడి జడ్‌పి ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యా ర్థులు ఇంగ్లిష్ భాషను నేర్చుకుంటున్న తీరును, స్టోరీ టెల్లింగ్, స్కిట్స్ తదితరాల ద్వారా భాషా నైపుణ్యాలు పెంపొందించుకున్న విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని పేద పిల్లలకు సైతం ఇంగ్లిష్ మీడియం చదువులను దగ్గర చేశారన్నారు. గ్రంథలయాలకు వెళ్లడం, క్రీడా స్ఫూర్తిని చాటడం, విజ్ఞాన సముపార్జనకు నిత్యం శ్రమించడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. బెండపూడి ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయులు, రైజ్ సమన్వయకర్త జీవీ ప్రసాద్, హెచ్ఎం జి.రామకష్ణారావు తదితరులను ఛైర్మన్ శ్రీనివాసరావు సత్కరించారు. కొమ్మినేని శ్రీనివాసరావు రచించిన ఆంధ్ర టు అమెరికా పుస్తకం గురించి కొందరు విద్యార్థులు ప్రస్తావించగా ఇంగ్లిష్ నైపుణ్యాలతో నేడు బెండపూడి విద్యార్థులు ఆంధ్ర ఖ్యాతిని అమెరికాకు చేర్చారని ప్రసాద్ మాస్టర్ పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చిన ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును, ప్రెస్ అకాడమీ కార్యదర్శి బాలగంగాధర్ తిలక్‌ను పాఠశాల ఉపాధ్యాయ బందం ధన్యవాదాలు తెలియజేస్తూ సత్కరించింది. కార్య క్రమంలో తొండంగి మండల విద్యాధికారి ఎస్.కె.బాబ్జి, ఎస్ఎస్ఏ కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి చామంతి నాగేశ్వరరావు, హెచ్ఎం జి.రామకృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తొండంగి వైస్ ఎంపీపీ ఎన్.గంగబాబు ఛైర్మన్ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులతో -రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరావు

గౌహతి సదస్సులో కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ రమేష్

డిజిటలైజేషన్‌తో విప్లవాత్మక మార్పులు

- గౌహతి సదస్సులో కమిషనర్ రమేష్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

డిజిటలైజేషన్ ప్రోత్సహించడం వల్ల అనూహ్యమైన మార్పులతో పాటు ఎంతో ప్రగతిని సాధించగలుగుతున్నామని కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. అస్సాం ప్రభుత్వం ఆధ్వర్యంలో అక్కడి ఐటి శాఖ పర్యవేక్షణలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కాంక్లేవ్ పేరిట గౌహతిలో జరిగిన సదస్సులో కాకినాడ కమిషనర్ ప్రధాన వక్తగా హాజరయ్యారు. నేషనల్ హెల్త్ మిషన్ సీఈవో డాక్టర్ ఆర్.ఎస్.శర్మ, అస్సాం ప్రభుత్వ ఐటి విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాగ్ గోయల్‌తోపాటు అనేక మంది సీనియర్ ఐఎఎస్‌లు, దేశంలోని ప్రముఖ ఐటి కంపెనీల ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న కమిషనర్ డిజిటలైజేషన్ ఫలితాలపై ప్రసంగిస్తూ, కాకినాడ కార్పొరేషన్‌లో డిజిటలైజేషన్‌తో సాధించిన ప్రగతిని అక్కడి నిర్వాహకులు, ప్రతినిధులకు వివరించారు. వర్చ్యువల్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్‌తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా డ్రాప్‌అవుట్స్ తగ్గి, విద్యార్థుల హాజరుశాతం పెరగడంతోపాటు విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్నప్రతిభను వెలికితీసే అవకాశం కలిగిందన్నారు. బాలికల విద్యాశాతం కూడా పెరగడంతోపాటు కరోనా సమయంలో వీటి ద్వారా డిస్టెన్స్ లెర్నింగ్ విద్యను అందించి, 13 శాతం విద్యార్థుల సంఖ్య కూడా పెంచగలిగామన్నారు. ఇక ఎపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ కూడా ఎంతో విజయవంతంగా జరుగుతోందన్న విషయాన్ని అక్కడి ప్రతినిధులకు వివరించారు. పారిశుధ్య నిర్వహణలో పనిచేసే వాహనాలకు వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం వల్ల ఏ సమయంలో ఏ వాహనం విధుల్లో పనిచేస్తున్నది లేనిది తెలిసే వెసుబాటు కలిగిందన్నారు. నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణతోపాటు హ్యూమన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్‌సిస్టమ్ (హెచ్ఆర్ ఎంఎస్) యాప్ ద్వారా నేరుగా ప్రభుత్వ యాప్‌కు అనుసంధానం చేసే విధానం కూడా మరెంతోప్రయోజనాన్ని ఇస్తోందన్నారు. సెన్సార్లతో కూడిన స్మార్ట్ లైట్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. మరీ ముఖ్యంగా ప్రతీ ఇంటికి ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌ను ఏర్పాటు చేసి ప్రతీ కార్మికుడు విధిగా చెత్త సేకరణకు వెళ్ళినప్పుడు ఆ ట్యాగ్‌ను స్కాన్ చేయాలనే నిబంధన ఉండడం వల్ల పారదర్శక సేవలకు ఆస్కారం లభించిందన్నారు. 24 గంటలు పనిచేసే కాల్‌సెంటర్ వల్ల కూడా అనేక ప్రయోజనాలను పొందగలిగామన్నారు. ముఖ్యంగా విపత్తుల నివారణలో కూడా ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించేలా మెరుగైన ఫలితాలు సాధించగలిగామన్నారు.

రూ.2.35 లక్షల అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా ఎస్‌పి యం. రవీంద్రనాథ్ బాబు వారి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, ఎస్ఇబి అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) పి.శ్రీనివాస్‌కు అందిన సమాచారం మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ఆధ్వర్యంలో తొండంగి మండలం నర్సిపేటలో యానాం పుదుచ్చేరి రాష్ట్రం నుంచి భారీ స్థాయిలో అక్రమంగా రవాణా చేస్తున్న అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ మార్కెట్లో సుమారు రూ. 2,35,000 విలువ గల 828 యానాం మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, కారు సీజ్ చేశారు. వీరిపై సబ్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో చాకచాక్యంగా వ్యవహరించిన ఎఎస్‌పి పి. శ్రీనివాస్ ఎఎస్ అజయ్ కుమార్ సింగ్, అధికారులు పి. సునీల్ కుమార్, అడబాల సతీష్, సిబ్బంది సిహెచ్ వి. నారాయణ రెడ్డి, అగ్గిరాముడు లను ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు అభినందించారు.

స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎఎస్‌పి శ్రీనివాస్, అధికారులు

కౌశల్ రాష్ట్రస్థాయి పోటీలో నాగేంద్ర ప్రతిభ

ప్రజాశక్తి ఏలేశ్వరం:

. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రతిభ అన్వేషణ పోటి (కౌషల్ 2022)లో సైన్స్ పోస్టర్ ప్రెజెంటేషన్‌లో ధర్మవరం పాఠశాల 9వ తరగతి విద్యార్థి రాయి నాగేంద్ర నాలుగవ స్థానం సాధించాడు. హెచ్ఎం శాంతి సుప్రియ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కౌశల్ 2022లో ఇద్దరు విద్యా ర్థులు బహుమతులు పొందారన్నారు. అనంతరం శుక్రవారం రాష్ట్రస్థాయిలో పోటీలో నాగేంద్ర నాలుగో స్థానం సాధించినట్లు తెలిపారు. నాగేంద్రను ఎంఇఒ వి.రాజబాబు, పాఠశాల ఛైర్మన్ కె. రాజబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

వల్లభ స్వామి ఆలయానికి రూ.1,67,948 ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతిలోని శంగార వల్లభ స్వామి ఆలయాన్ని యాత్రికులు దర్శించుకున్నారని ఈవో పులి నారాయణమూర్తి తెలిపారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,29,280, అన్నదానం విరాళాల ద్వారా రూ.38,668 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ప్రజాప్రతినిధులు కుంచే బుచ్చిరాజు,కర్రి జగదీష్,ఆలయ సిబ్బంది కృష్ణమోహన్‌రావు, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు, అంజనీ కుమార్, గ్రామస్తులు సహాయ సహకారాలు అందించారన్నారు.

చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్ .. సొమ్ము రికవరీ

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామంలో ఈ నెల 3న కనక దుర్గా ట్రేడర్స్ సిమెంట్, ఇనుము దుకాణంలో జరిగిన చోరీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి చోరీ సొమ్ముతో పాటు బంగారం, వెండి రికవరీ చేసినట్లు అడిషనల్ ఎస్‌పి జి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇదే షాప్‌లో పనిచేస్తున్న వ్యక్తి కుసుమ వంశీ తన స్నేహితుడైన ముద్దపురం గ్రామానికి చెందిన కాశీ సాయి ద్వారా తాడేపల్లిగూడెం పోలీస్‌స్టేషన్లో పలు కేసుల్లో నిందితుడైన లంకలపల్లి గ్రామానికి చెందిన చందు అనే చంద్రశేఖర్‌లతో కలిసి దొంగతనానికి పాల్పడ్డారు. షాపు యజమాని ముళ్ళపూడి దుర్గానాథ్ 3న షాపులో అమ్మకాలకు సంబంధించి రూ.38,50,000 నగదు బీరువాలో పెట్టటం కుసుమ వంశీ గమనించాడు. ఆ డబ్బు దొంగలించడానికి ప్రణాళిక తయారుచేశాడు. 3న తనతో పాటు మిగిలిన ఇద్దరితో కలిసి షాప్ షట్టర్ పై భాగంలో గల ఖాళీ స్థలంలో నుంచి వంశీ షాపులో నికి దిగి బీరువాలో ఉన్న మొత్తం నగదుతో పాటు 110గ్రాముల బంగారు నాణేలు, 1200 గ్రాముల బరువు గల వెండి వస్తువులు చోరీచేశాడు. మరలా షట్టర్ పై భాగము నుంచి బయటకు వచ్చారు. అక్కడే కొద్ది దూరంలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితులతో కలిశాడు. దొంగలించిన సొమ్ములో లంకలపల్లి చందు రూ.12 లక్షల 50 వేల నగదు, వెండి వస్తువులు, కుసుమ వంశీ రూ.13 లక్షల నగదు, బంగారు నాణాలు తీసుకోగా, కాశీ సాయి రూ.13 లక్షల నగదు తీసుకొని వారి వారి ఇళ్లకు వెళ్లిపోయారు. మరునాడు జరిగిన సంఘటనపై యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నామని అడిషనల్ ఎస్‌పి తెలిపారు.

దీనిపై ఇంఛార్జి ఎస్‌పి సిహెచ్.సుధీర్‌కుమార్ రెడ్డి సూచనల మేరకు కొవ్వూరు డిఎస్‌పి విఎస్ఎన్.వర్మ పర్యవేక్షణలో నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వరరావు దర్యాప్తు చేశారు. నిందితులను పట్టుకోవడంలో కొవ్వూరు సిసిఎస్ ఎస్ఐ పి.రవీంద్ర బాబు, ఎస్.ఐ.అప్సరి బేగ్, ఎస్ఐ కె.రామారావు, తాళ్లపూడి ఎస్ఐ కెవి. రమణ, నిడదవోలు ఎస్ఐ పి.నాగరాజులు ప్రత్యేక బృందాలుగా పనిచేశారని అదనపు ఎస్‌పి తెలిపారు. 10వ తేదీన నిందితులను అరెస్ట్ చేసి వారిలో లంకలపాల్లి చంద్రశేఖర్ వద్దనుంచి రూ.10లక్షల 50 వేల నగదు, కుసుమ వంశీ వద్ద నుంచి రూ.12లక్షల 50వేల నగదు, 110 గ్రాముల బంగారు నాణేలు, కాశీ సాయి వద్ద నుంచి రూ.12 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని అదనపు ఎస్‌పి జి.వెంకటేశ్వరరావు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్‌పి జి.వెంకటేశ్వరరావు, స్వాధీనం చేసుకున్న నగదు,బంగారం,వెండి, అరెస్టయిన నిందితులు

ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A. 210/2021, E.P. 110/2018
O.S. 38/2016

Between:
1. అనమల్ పద్మావతి
2. పెదపాటి నారాయణరావు **-పిటీషనర్లు**

AND

1. నారగాని అనంతలక్ష్మి (died)
2. నారగాని సత్యనారాయణ (died)
3. నారగాని రాజు **-రెస్పాండెంట్లు**

ఈ నెంబరు E.A. చనిపోయిన 2వ రెస్పాండెంటు (2వ JDR) అయిన నారగాని సత్యనారాయణ గార్కి 3వ రెస్పాండెంటును వారసులుగా చేర్పించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున మీలో 3వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 15-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీలో 3వ రెస్పాండెంటు వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లు లగాయతు హాజరు అయి మీకు వున్న ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

సాదె నరసింహారావు
పిటిషనర్లు తరపు అడ్వకేటు, పెద్దాపురం

నేరాలు ఘోరాలు

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలో వివాహిత శనివారం అనుమానాస్పదంగా మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలివి.. సంకుల తేజశ్రీ భర్త సంకుల రాంబాబుది దేవరపల్లి మండలం చిన్నాయగూడెం. ఇతను నల్లజర్లకు చెందిన బుసనబోయిన నాగేశ్వరరావు కుమార్తెను రెండేళ్ల క్రితం వివాహం చేసుకొని నల్లజర్లలో ఉంటు న్నాడు. వీరికి ఏడాది వయసు ఉన్న కుమార్తె నందిని ఉంది. తేజశ్రీ, భర్త రాంబాబుకు మధ్య విభేదాలు కారణంగా రాంబాబు కొద్దిరోజులుగా స్వగ్రామం చిన్నాయ గూడెంలో ఉంటూ తేజశ్రీ మొబైల్‌కు నిన్ను చంపేస్తాను అని మెసేజ్ పంపి నట్లు సమాచారం. శనివారం ఉదయం రాంబాబు భార్య తేజశ్రీ ముఖంపై దిండి ఉంచి అదిమిపెట్టి ఊపురాడకుండా చేసి చనిపోయిన అనంతరం కుర్చీలో కూర్చోబెట్టి తాడు మెడకు వేసి పైన వేలాడదీశాడని, కుమార్తె నందిని ను పక్కింట్లో వారికి అప్పజెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లుగా బంధువులు ఆరో పిస్తున్నారు. ఈ ఘటనపై తేజశ్రీ తండ్రి నాగేశ్వరరావు పోలీసులకు చేసిన ఫిర్యాదు చేశారు. సిఐ లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఎస్ఐ ఎం.మోహన్ రావు మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ప్రభుత్వా సుపత్రికి పిఎం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో మృతి చెందిన వ్యకి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తాళ్లపూడి

బల్లిపాడు ఏటిగట్టుపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలివి.. గురుగుబెల్లి ఆనందరావు ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికుడు. టిఫిన్ తేవడానికి వెళుతుండగా కొవ్వూరు వైపు వెళ్తన్న లారీ వెనక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. మృతిని భార్య రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE JUDGE : FAMILY COURT AT: VISAKHAPATNAM
E.P. 20/2022 in G.W.O.P.1482/2018

Between:
Sri Madabattula Kiran Kumar ...D.Hr/ Petitioner

And:
Smt. Madabathula Gayathri ...J.Dr/Respondent

NOTICE

To,
J.Dr/ Respondent:
Smt. Madabathula Gayathri,
W/o.M.Kiran Kumar,
Hindu, aged 38 years,
C/o.Vanapalli Saibabu,
D.No.46-6-46/A,
Behind YSRC Office,
Near Umaramalingeswara Kalyanamantapam,
Rajahmundry-533101.

Please take notice that the above case filed by the D.Hr/ Petitioner against you and the matter stands posted to **29-12-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-12-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Court)

K. TIRUMALA PRASAD,
Advocate
D.No.49-26-31, Madhuranagar,
Visakhapatnam-16.
Cell: 7989883805

కోర్టు నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం. 107/2021

బిట్వీన్:
శివనేని సత్యనారాయణమూర్తి **-వాది**
అండ్
ఉప్పులూరి అనంతలక్ష్మి సత్యవతి దేవి అనే శ్రీదేవి వగైరాలు **-ప్రతివాదులు**

టు:
డి-5: చీమలకొండ శ్యామల అనే ఉప్పులూరి శ్యామల, భర్త: భరద్వాజ్, D/o. ఉప్పులూరి సూర్యనారాయణ, C/o. ఉప్పులూరి అనంతలక్ష్మి సత్యవతి దేవి అనే శ్రీదేవి, శివల గ్రామం, కె.గంగవరం మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఎ.పి. **-5వ ప్రతివాది**

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా సదరు పైన తెలిపిన వాది ప్రతివాదులుపై పై కోర్టు నందు ప్రామిశరీ నోటు బాకీ వసూలుకై వ్యాజ్యం దాఖలు చేసియున్నారు. సదరు వ్యాజ్యం నందు 5వ ప్రతివాదికి ఎన్ని పర్యాయములు కోర్టు వారు సమన్లు పంపించినను వాటిని తీసుకోనందున, సమన్లు జారీ జరగనందున ఈ పత్రికా ప్రకటన ద్వారా 5వ ప్రతివాదికి తెలియజేయునదేమనగా సదరు పై వ్యాజ్యం విచారణకై కోర్టు వారు **ది. 13-12-2022** కి వాయిదా వేసియున్నారు. కావున పైన వివరించిన తేదీన **ఉదయం గం॥ 10.30 ని॥లకు** 5వ ప్రతివాది స్వయంగా గాని లేదా వారి తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై సమాధానం దాఖలు చేసుకోవలెను. అట్లు విఫలమైన యెడల కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

కర్రి రామకృష్ణ
ద్రాక్షారామ న్యాయవాది
తేది:10-12-22 సెల్:9908031301